జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 16 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 6

## పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతులు

## ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి

ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి:*

నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని నోడల్ అధికారులకు

2 లో...



## మలినమవుతున్న...
# నీరు
## పట్టించుకోని అధికారులు

వాటర్ ప్లాంట్లలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం సంబంధిత అధికారులు తనిఖీలు చేయడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో దాదాపు వెయిలకు పైగా వాటర్ ప్లాంట్స్ ఉన్నాయి. కానీ వాటికి అన్ని రకాల అనుమతులు ఉన్నాయా లేదా అనేది గుర్తించాల్సిన అవసరం ఉంది ఇక ఆర్వో ప్లాంట్స్ అయితే వీధికో ఒకటి రెండు కనిపిస్తుంటాయి. విచ్చల విడిగా మినరల్ వాటర్ ప్లాంట్స్ ఈ నీటిని త్రాగడం ద్వారా అనారోగ్యం పాలు అవుతున్న ప్రజలు కానీ వాటికి అన్ని రకాల అనుమతులు ఉన్నాయా లేదా అనేది గుర్తించాల్సిన అవసరం ఉంది.

◆ జగిత్యాల, ప్రజాజ్యోతి

2 లో..

- కరువైన తనిఖీలు
- పుట్ట గొడుగులుగా వెలుస్తున్న వాటర్ ప్లాంట్స్
- యథేచ్ఛగా అమ్మకాలు
- నాణ్యత ప్రమాణాలు కరువు
- కొని తెచుకుంటున్న ఆరోగ్య సమస్యలు



# ముగ్గురు నిందితుల ముఠా అరెస్ట్

- తాళం వేసినా ఇళ్లు, మోటార్ సైకిళ్లు, వ్యవసాయ కరెంటు మోటార్ల దొంగిలించడం
- 6 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

*మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:*

సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాల కేసులలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.6 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్లు, మోటార్ సైకిళ్లు, వ్యవసాయ కరెంటు మోటార్ల దొంగతనాలు ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మెట్ పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో, మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి. ఈ బృందం సీసీటీవీ ఫుటేజీలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా శనివారం ఉదయం ఇబ్రహీంపట్నం ఎక్స్ రోడ్డు వద్ద ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారిని విచారించగా వారు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. మెట్ పల్లికి చెందిన స్క్రాప్ వ్యాపారితో కలిసి ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలిందని నిందితులు మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కథలాపూర్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. దొంగిలించిన వస్తువులను స్క్రాప్ వ్యాపారికి విక్రయించి, డబ్బులు పంచుకునే వారు తెలియజేసినారు. పోలీస్ సిబ్బంది నిందితులకు

మిగతా 6 లో...



## ఇందిరమ్మ ఇండ్లు అనుమతులు లబ్ధిదారులకు త్వరగా అందజేయాలి

100 శాతం సబ్సిడీతో ఇండ్ల నిర్మాణం

నా నాణ్యతతో ఇంటి నిర్మాణాలు చేపట్టాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



2 లో...

## ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి



(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్టు అనుగుణంగా మెటీరియల్ అంతా ఉందా? లేదా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీఓలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# మలినమవుతున్న నీరు

**జగిత్యాల, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి.**

వాటర్ ప్లాంట్లలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం సంబంధిత అధికారులు తనిఖీలు చేయడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో దాదాపు వెయిలకు పైగా వాటర్ ప్లాంట్స్ ఉన్నాయి. కానీ వాటికి అన్ని రకాల అనుమతులు ఉన్నాయా లేదా అనేది గుర్తించాల్సిన అవసరం ఉంది ఇక ఆర్వో ప్లాంట్స్ అయితే వీధికో ఒకటి రెండు కనిపిస్తుంటాయి.విచ్చలవిడిగా మినరల్ వాటర్ ప్లాంట్స్ ఈ నీటిని త్రాగడం ద్వారా అనారోగ్యం పాలు అవుతున్న ప్రజలు కానీ వాటికి అన్ని రకాల అనుమతులు ఉన్నాయా లేదా అనేది గుర్తించాల్సిన అవసరం ఉంది. ఇక ఆర్వో ప్లాంట్స్ అయితే వీధికి ఒకటి రెండు కనిపిస్తుంటాయి. ఈ ప్లాంట్లలోని నీటిని వాటర్ క్యాన్ లలో నింపుకొని ఆటోలలో తరలించి ఆ నీటిని విక్రయిస్తున్నారు. ఈనీటిలో నాణ్యత పరిణామాలు ఉంటున్నాయ అనేది ప్రశ్నే ఈనీటి ఉపయోగం ఏ రోజుకు ఆ రోజుకె ఉంటుంది కానీ చాలా చోట్ల ఈ నీటిని బయట దొరికే ప్లాస్టిక్ బాటిల్స్ లో 1 లీటర్ 1/2 లీటర్ ,ప్లాస్టిక్ కవర్లలో నింపి వాటిపై వివిధ రకాల స్టిక్కర్లు వేసి నేరుగా మార్కెట్లోకి పంపి 10 రూపాయల నుండి 2 రూపాయల వరకు అమ్ముతున్నారు. కానీ వీటిపై ఐఎస్ఐ మార్క్ తో పాటు ఎప్పుడు తయారు చేశారో ఎక్స్పయిరీ తేదీలు కూడా ఉండవు ఇలాంటివి కూడా అమ్ముతున్నారు.ఇలాంటివి త్రాగి వినియోగదారులు అనారోగ్య పాలు అవుతున్నారు ఒకవేళ అవి ఎలా ఉన్న కానీ నాణ్యత విలువలు తెలియజేసే విషయాన్ని ముద్రించకుండా అమ్ముతున్నారు. వినియోగదారులు తక్కువ ధరకే వస్తుంది అని ఆలోచించకుండా ఆ బాటిల్స్ లోని వాటర్ కొనుగోలు చేసి వాడుకుంటున్నారు. దీని వలన శరీరానికి శక్తిని ఇస్తాయి, దాహం తీరుతుంది అని ఇలాంటివి కొని ఆరోగ్యాన్నికి హాని చేసుకుంటున్నారు అని ఆలోచించడం లేదు. ఇలా నిల్వ ఉంచిన నీటి వలన నీరు కలుషితం అయ్యే ప్రమాదం పొంచి ఉంటుంది. అదే పేరుగాంచిన బ్రాండ్ కంపెనీల వాటర్ సీసాలపై ఐఎస్ఐ ముద్ర స్కానింగ్ తో పాటు తేదీ ఎక్స్పయిరీ డేట్ ఉంటాయి. నాణ్యత ప్రమాణాలు కూడా ఉంటాయి. వీటి ధర రూ.20 వరకు ఉంటాయి. గ్రామాలలో మున్సిపాలిటీలలో గాని వాటి పరిధిలలో ఉన్న ఆర్వో ప్లాట్లపై సంబంధిత అధికారులు పట్టించుకోవాల్సి ఉండగా వాటి గురించి కనీసం పట్టించుకున్న దాఖలాలు లేకపోవడం గమనార్హం అంతే కాకుండా వీటిని తనిఖీలు చేసిన సందర్భాలు తక్కువనే చెప్పచ్చు

### మినరల్ వాటర్ మంచిదా..? జనరల్ వాటర్ మంచిదా..?

భూమిలోని రక్షిత భూగర్భ వనరుల నుండి వచ్చే నీటిని మినరల్ వాటర్ అంటారు. ఇది సహజ వడపోత, క్రిమిసంహారకం చేయబడిన నీరు. మినరల్ వాటర్ లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మనం త్రాగే నీరు ఈ మద్యకాలంలో కొందరు వ్యాపారస్తులు వారి వారి దుకాణం సముదాయాలలో ఉంచుతూ వారు ఏవేవో యంత్రాల ద్వారా శుద్ధిచేసిన మినరల్ వాటర్ ని కొని అవే మంచివి అని లీటర్ 4 రూపాయల నుండి 5 తీసుకుంటున్నారు తక్కువ రూపాయలు పెట్టి కొంటున్నా కానీ కొన్ని పెద్ద కంపెనీలు వ్యాపార సంస్థలు లీటర్ డబ్బా రూ.20 అమ్ముతున్నారు. కాని వాటిలో స్వచ్ఛతా ఉందా..? అనే సందేహం చాలా మందిలో ఉంది. కానీ ఈ మధ్య చేసిన సర్వేలో తేలిన విషయం ఏంటంటే నీళ్లలో ఒక కెమికల్ కలిపి వాటిని మినరల్ వాటర్ లా అమ్ముతున్నారు అని పలువురు పేర్కొంటున్నారు స్వచ్ఛమైన వాటర్ తాగకపోతే అన్నింటికీ ప్రమాదమే, మార్కెట్లో కొనే మినరల్ వాటర్ వలన మన శరీరంలో ఎముకల చుట్టూ ఉండే కాల్షియం కరిగిపోయి ఎముకలు డొల్ల అవుతున్నాయి. దీని వలన ఎముక పటుత్వం కోల్పోయి చిన్న చిన్న సంఘటనలకే విరిగిపోతున్నాయి. భారతదేశంలో ఉన్న మన పూర్వికులు కొన్ని లక్షల సంవత్సరాల క్రితమే మన ఆరోగ్యం కోసం కొన్ని సూత్రాలు చెప్పారు. అందులో ఇది ఒకటి నీరును శుభ్రపరిచేందుకు రాగి, ఇత్తడి బిందెలు చెంబులు వాడేవారు వీటిని వాడడం వలన నీటిలో ఉండే సూక్ష్మ క్రిములు చనిపోతాయి అని అంటుండేవారు ఈ మధ్య జరిగిన ఒక ప్రయోగంలో రోటెడ్ అనే శాస్త్రవేత్త పాత్రలు మట్టిపాత్రలు ఇత్తడి, రాగి పాత్రలలో విరోచన కారి అయిన ఒక సూక్ష్మ క్రిమిని వేశారు దీనిని 24 గంటల తరువాత పరిశీలించగా ఇత్తడి రాగి పాత్రలలో వేసిన క్రిములు శాతం తగ్గింది. మరల 48 గంటల తరువాత పరిశీలించగా రాగి, ఇత్తడి పాత్రలలో క్రిములు 99 శాతం నశించిపోయాయి. కానీ ప్లాస్టిక్ పాత్రలలో వేసిన క్రిమి 24 గంటలకు రెట్టింపు అయింది. 48 గంటలకు దానికి రెట్టింపు అయిందని కనుగొన్నారు. ఈమద్యకాలంలో అనేక స్టార్ హోటల్స్ రాగి పాత్రలను వాడడం మనం చూస్తున్నాం ఇలా వాడటం గమనార్హం. ఎందుకంటే వారికి కస్టమర్స్ ఆరోగ్యం ముఖ్యం కాబట్టి వానకాలం 4 నెలలు రాగి పాత్రలో నీళ్లు
చలికాలం 4 నెలలు ఇత్తడి పాత్రలో నీళ్లు, ఎండకాలం 4 నెలలు మట్టిపాత్రలో కుండలు, రంజన్లు వంటి వాటిలో ఉంచిన నీళ్లు తాగడం శ్రేయస్కరం కనుక రాగి, ఇత్తడి, మట్టిపాత్రలను వాడితే ఆరోగ్యానికి అన్నిరకాల మంచి చేస్తుంది అని వైద్యులు చెబుతున్నారు.
అల్యూమినియం, ప్లాస్టిక్ వదలండి. ఆరోగ్యాన్ని కాపాడుకోండి. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వాడుతున్నారా..? అయితే ఇవి తప్పక తెలుసుకోండి
ప్రయాణాల్లో బజారులో పనిమీద వెళ్లినప్పుడు దాహం వేస్తే మినరల్ వాటర్ కొని తాగాల్సిందే. పరిశుభ్రంగా ఉండే నీటిని తాగడం మనకు అవసరమే. అయితే అలా బాటిల్ కొనేటప్పుడు ఒక్క విషయాన్ని మాత్రం ఖచ్చితంగా గమనించాల్సిందే ప్లాస్టిక్వాటితో కాఫీ,టీ కప్స్ తయారు చేస్తారు అని వాటిలోకి కార్సినోజెనిక్ సమ్మేళనాలను విడుదల చేస్తాయి.ఈ మద్య కాలంలో మనుష్యులకు బయట ప్లాస్టిక్ బాటిల్స్ వాటర్ తాగడం ఫ్యాషన్ అయిపోయింది. డబ్లూహెచ్వో ఒక హెచ్చరిక జారి చేయాల్సి వచ్చింది ఎందుకంటే 99 శాతం ప్రజలు 100 టిడిఎస్ కన్నా తక్కువ ఉన్న నీళ్లు త్రాగుతున్నారు. ప్రజల నమ్మకం ఏమిటంటే 65-75 టిడిఎస్ ఉన్న నీరు చాలా తీయగా ఉంటాయి. 100 టిడిఎస్ కన్నా తక్కువ ఉన్న నీరు త్రాగడం వలన గుండె జబ్బులు రావడం, జుట్టు రాలిపోయే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. ఆర్వో పురిఫికేషన్లో 90 శాతం పోషకాలు బయటికి పోతాయి, విచిత్రం ఏమిటంటే బయట దొరికే బాటిల్ వాటర్ ని మనం మినరల్ వాటర్అంటాం కానీ వాళ్ళు నాణ్యత ప్రమాణాలు పటిస్తున్నారో తెలుసుకోలేక పోతున్నాము ఈ విషయం న్యాయం స్థానం వరకు వెళ్లేసరికి అక్కడ మినరల్ వాటర్ అనే పదం వాడడం నిషేదం అని తేల్చి చెప్పింది మీరు ఏ నీరు తాగాలనుకున్న ముందు అవి కాచుకొని తాగడం మంచిది. మనం మార్కెట్లో 30 రూపాయలు పెట్టి 20 లీటర్ల మినరల్ వాటర్ కొన్న అవి పూర్తిగా శుద్ధి చేస్తారని చెప్పలేము కనుక మనం నీటిని కాచుకొని తాగడం మంచిది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ బండ్లపై తనిఖీలు నిర్వహించిన ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు అనుమతులు లబ్ధిదారులకు త్వరగా అందజేయాలి

**జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి:**

ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు త్వరగా అనుమతులు అందజేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవో ఏంపీఓ ఏఈ, డిఈ పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అర్హత ఉన్న నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని అన్నదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల క్రింద ఇల్లు నిర్మించుకునే ప్రతి ఇంటికి 100 శాతం సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ప్రజ పాలన దరఖాస్తుల స్వీకరించబడిన వాటిని ఇందిరమ్మ యాప్ ద్వారా లబ్ధిదారుడి వివరాలు సేకరించబడ్డాయి. గత నెల గ్రామసభలో ప్రచురితం చేయడం జరిగిందని అన్నారు . ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 26 వ తేదీన పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయబడిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు మంజూర చేయబడినవని. ఇట్టి మంజూరు చేయబడిన ఇండ్లకు అర్హత గల లబ్ధిదారులందరికీ ఇంటి నిర్మాణం ప్రారంభించడం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులకు కోరనైనది. ఒక్కొక్క ఇల్లు 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో తక్కువ కాకుండా ఆర్ సీ సిలు కప్పుతో ,పడకగది ,హాల్ కిచెన్ టాయిలెట్స్ ,వంటి సౌకర్యాలతో నిర్మించవలసిందిగా తెలిపారు. ఇంటి నిర్మాణం నమూనా ప్రకారం కలిగి ఉండాలి. సకాలంలో పూర్తి చేయడం కోసం మేస్త్రీలకు నిర్మాణ కూలీలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటి నిర్మాణం లబ్ధిదారుల సర్వే లో సూచించిన స్థలంలోని మార్క్ అవుట్ ఇవ్వాలని తెలిపారు. దశలవారీగా లబ్ధిదారులకు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఇటువంటి అవంతరాలకు తావు లేకుండా పక్కాగా నిర్మాణ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్, బి గౌతమ్ రెడ్డి డి హౌసింగ్ డి ఈ, ప్రసాద్,ఆర్ డి రఘు వరుణ్ ఎంపీడీవోలు , ఎంపీఓలు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామపంచాయతీగా మార్చిన ఘనత కేసిఆర్ ది

### లంబాడీలో జ్ఞాన జ్యోతిని వెలిగించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్





*జగిత్యాల రూరల్, ఫిబ్రవరి15, ప్రజా జ్యోతి:*

జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలంలో శనివారం రోజున ధర్మానాయక్ తాండ గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని వారి విగ్రహానికి పూజలు చేసిన జిల్లా మా జీ తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. దావా వసంత మాట్లాడుతు సంత్ సేవాలాల్ మహారాజ్గురు, హింస పాపమని, మత్తు, ధూమ పా నం శాపం అని హితవు పలికి బం జారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు అని అన్నారు సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు అనంతరం కెసిఆర్ ముందస్తు జన్మదినోత్సవంలో భాగంగా వృక్షోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి వెంట, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెలు రాజు,మండల ధర్మనాయక్ తం డా మాజీ సర్పంచ్ సంతోష్, యూత్ అధ్యక్షులు మదన్ సిలివెరీ, ఆర్ మ్ పీ సంఘం మండల అధ్యక్షులు అండబెట్ల ప్రసాద్, నాయకులు సాంబారి గంగాధర్, గంగారెడ్డి, వెంకటేష్, గంగాధర్ భూక్యా గిరిజన బిడ్డలు మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం,బంజారాల మార్గ దర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





*జగిత్యాల రూరల్, ఫిబ్రవరి15, ప్రజా జ్యోతి:*

జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం ధర్మానాయక్ తాండ గ్రామంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి వారి ఆశయాలు ఆలోచనలను స్మరించుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి,మండల నాయకులు కోల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సంతోష్ మాజీ ఉపసర్పంచ్ నీల బంజారా కుల సంఘం నాయకులు రవి నాయక్, తిరుపతి ,గంగాధర్, దుబ్బా నాయక్, శ్రీను,మ్యకల శేఖర్,మల్లేశం, రాజేష్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని టిపిటిఎల్ ఎ సంఘ సభ్యులు

### సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేత



*జమ్మికుంట, ఫిబ్రవరి15, ( ప్రజాజ్యోతి ):*

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని జమ్మికుంటకు చెందిన ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ సంఘ సభ్యులు కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శనివారం రాత్రి కలిసి వినతిపత్రం అందజేసినట్లు టిపిటిఎల్ఏ అధ్యక్షుడు రహిమాన్ ఖాన్ తెలిపారు.. ఈ సందర్భంగా ప్రవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు నరేందర్ రెడ్డి శాలువాతో సత్కరించారు.. అనంతరం అధ్యక్షుడు రహమాన్ ఖాన్ మాట్లాడుతూ నిరుద్యోగులమైన తమకు డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విద్యాసంస్థల యాజమాన్యాలు పిఎఫ్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు పాఠశాల కళాశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సీనియారిటీని బట్టి డీఎస్సీలో వెయిటేజ్ మార్కులు కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు పనిచేస్తున్న ఉపాధ్యాయుల కోసం పనికి తగిన వేతనం కల్పించేలా చట్టం చేసేలా ఒత్తిడి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు.. వీటన్నింటిని చర్చించిన అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే జమ్మికుంటలో ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ కి ఒక సభను ఏర్పాటు చేసి వినతి పత్రంలో తెలిపిన వివిధ సమస్యలపై సభాముఖంగా పరిష్కార దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సదయ్య, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రాజేందర్, మీడియా కన్వీనర్ అంకుస్, కిషన్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జాన్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ని తరిమికొడదాం భవిష్యత్తును కాపాడుదాం

*ఇల్లందకుంట, ఫిబ్రవరి15, ( ప్రజాజ్యోతి ):*

ఇల్లందకుంట మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే జయప్రకాష్ అధ్యక్షతన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం పుడమి నాయకులను ఎన్నుకున్నారు..కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్, జిల్లా ఇన్చార్జ్ మామిడి శంకరయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను చిన్న పిల్లల నుండే పర్యావరణ పరిరక్షణకై నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా ప్రేరేపించాలని పర్యావరణంలో భాగంగా భూమాతను పరిరక్షించాలని మట్టి, గాలి, నీరుతో మనం నిత్యం సంబంధం కలిగి ఉన్నామని అవి లేకపోతే మానవుని మొనగాడ లేదని మొక్కల సంరక్షణ, ఔషధ మొక్కల పెంపకం వాటి ఉపయోగం పై అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ , నీటినీ నిల్వ చేయడంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగినది. పాఠశాలలోని ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందర్నీ తరగతికి ఇద్దరు చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని , పై అంశంపై విద్యార్థులందరికీ అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. తర్వాత పాఠశాలలోని పురాతన చెట్టును మొదటిగా గుర్తించి ఆ చెట్టును అలంకరించి ఒక పర్యావరణ దేవతగా పూజించారు... ఈ కార్యక్రమంలో మెంటర్ టీచర్ జె. రాధిక రాణి, సుధాకర్ మరియు సిహెచ్. వేణు, కే .శంకర్, ఎం. సమ్మిరెడ్డి. అన్నపూర్ణ. కే. సత్యనారాయణ , సిహెచ్. కౌసల్య, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ డి .ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలకు దిశా నిర్దేశించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి



*జగిత్యాలటౌన్,ఫిబ్రవరి15,(ప్రజాజ్యోతి ).*

శనివారం రోజు భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం గ్రాడ్యుయేట్ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ బూత్ ఇంచార్జ్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొని దిశా నిర్దేశించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్:– బోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ జిల్లా ఇంచార్జ్ అయ్యన్న, భూమన్న జగిత్యాల జిల్లా ప్రబారి రంజిత్ మోహన్ జి, జగిత్యాల్ జిల్లా ఎమ్మెల్సీ కన్వీనర్ వద్దేపల్లి శ్రీనివాస్, జగిత్యాల నియోజకవర్గం గ్రాడ్యుయేషన్ ప్రబారి అందాపు రాజేష్, జగిత్యాల నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కన్వీనర్ నలవాల తిరుపతి, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ జిల్లా పట్టణ పదాధికారులు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలనే కాలపరిమితి పెంపు

### ★ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



*కొడిమ్యాల,ఫిబ్రవరి 15,(ప్రజాజ్యోతి ):*

రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా సహకార సంఘం,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కాల పరిమితిని ఆరు నెలలు పొడిగించడం జరిగిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్యాక్స్ కార్యాలయంలో పాలక వర్గాల పదవి కాలాన్ని పొడగించిన సందర్భంగా చైర్మెన్ మేనేని రాజనర్సింగరావు,సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ను శాలువతో సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలక మండలి లేకపోతే రైతులకు అందించే సేవల్లో ఇబ్బందులు తలెత్తుతాయని,రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో వారికి ఆరునెలల గడువు పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని పాలక మండలి వినియోగించుకొని రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు



*కొడిమ్యాల,ఫిబ్రవరి 15,(ప్రజాజ్యోతి ):*

మండలం గంగారాం తండాలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి 286వ జయంతిని శనివారం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. సేవలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి బంజారా సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు.తండాలోని ప్రజలు బంజారా పాటలతో,ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యే సత్యం మాట్లా డుతూ జాతికోసం జీవితాన్నే త్యాగం చేసినమహామనిషి సేవాలాల్ అని కొనియా డారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించాడు.

## నల్లగొండ జాతర హుండీ ఆదాయం లెక్కింపు



**కొడిమ్యాల, ఫిబ్రవరి 15,(ప్రజాజ్యోతి):**
మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర హుండీ ఆదాయాన్ని శనివారం అధికారుల సమక్షంలో లెక్కించారు.టికెట్ల ద్వారా రూ.3926 90,వేళముల ద్వారా రూ.336000,హుండీ ద్వారా రూ.9856 34,మొత్తంగా రూ.1714324 ఆదాయం సమకూరింది.31.9 గ్రాముల బంగారం,7.136 కిలోల వెండిని భక్తులు కానుకలుగా సమర్పించుకున్నారు.ఐదు రోజుల పాటు వైభవంగా సాగిన నల్లగొండ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చిన విషయం తెలిసిందే.

## జ్యోతి బిల్డింగ్ బ్లాక్ ప్లే స్కూల్లో చిన్నారులచే గ్రీన్ డే వేడుకలు



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో శనివారం రోజున గ్రీన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వాటి ఉపయోగాలను వివరించారు.ఆకుపచ్చని పండ్లు మరియు కూరగాయలలో క్లోరోఫిల్, ఫైబర్, ల్యూటేన్, జియాక్సాంథిన్, కాల్షియం, ఫోలేట్, విటమిన్–సి మరియు బీటాకెరోటిన్ ఉంటాయి. ఈకూరగాయలలో కనిపించే పోషకాలు క్యాన్సర్ వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, రక్తపోటు క్రమబద్ధీకరించడంలో, చెడుకొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, ఆహారాన్ని జీర్ణం చేయడంలో, రెటీనా ఆరోగ్యం మెరుగుపరచడంలో మరియు దృష్టి సంబందిత సమస్యలను తగ్గించడంలో, హానికరమైన ఫ్రీరాడికల్స్ తో పోరాడటంలో మరియు రోగనిరోధకవ్యవస్థను పెంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి అని వివారించారు.అదే విధంగా వేసవి కాలంలో పుచ్చకాయ , దోసకాయ లు తినడం వలన ఉపశమనం కలుగుతుంది అని అన్నారు. అలాగే ప్రతి రోజు పచ్చి కూరగాయలు పండ్లు ఫలాలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటుంది అని పిల్లలకు బోధించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో కంప్యూటర్ షాప్ లో భారీ అగ్ని ప్రమాదం




దగ్ధం అయిన కంప్యూటర్స్

**జమ్మికుంట, ఫిబ్రవరి15, (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలో వీణవంక రోడ్ లో గల శ్రీకృష్ణ కంప్యూటర్ షాప్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల షాపులో మంటలు చెలరేగి భారీ నష్టం సంభవించినట్లు స్థానికులు తెలిపారు..శనివారం రాత్రి షాప్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతంలో కరెంటు సరఫరా కట్ అయిందని వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చి మంటలను అ దుపులోకి తీసుకొని ప్రమాదాన్ని స్థాయి ని తగ్గించినట్లు తెలిపారు.. షాపులో ఎంతవరకు ఆస్తి నష్టం సంభవించిందో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లోటస్ పాండ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు






**జమ్మికుంట, ఫిబ్రవరి15, (ప్రజాజ్యోతి ):**
ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో వీడలేమంటూ, వీడిపోమంటూ స్టూడెంట్ నంబర్ వన్ సినీమా తరహాలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు తొమ్మి దో తరగతి విద్యార్థులు... జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో శనివారం రాత్రి పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పండుగల నిర్వహించారు... ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు అందించారు.. ఈసందర్భంగా చైర్మ న్ డాక్టర్ పుల్లూరి సం పత్ రావు మాట్లాడతూ పట్టుదలతో చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు.. క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యానందించిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు..అనంతరం నృత్యాలతో, గీతాలతో, స్లామ్ పుస్తకాలతో, ఒకరికొకరు గుర్తుండిపోయేలా విద్యార్థులు తమ తమ భావాలను వ్యక్తపరచుకున్నారు. విద్యార్థులు ట్రెడిషనల్ దుస్తులతో హాజరై కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల పదవీ కాలాన్ని పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం

### మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ పోనగంటి సంపత్

**జమ్మికుంట, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవీ కాలాన్ని మరో 6 నెలలు పొడిగించినందుకు, జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోనగంటి సంపత్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నాగేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయం వలన సహకార సంఘాలు రైతులకు మరో ఆరు నెలల పాటు సేవలు అందించే అవకాశం ఏర్పడిందని అన్నారు.ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని సంఘాన్ని మరింత అభివృద్ధి పథంపై నడిపించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. సహకార సంఘం ఉపాధ్యక్షులు మామిడి తిరుపతి రెడ్డి,పాలక వర్గ సభ్యులు రాజయ్య, తిరుపతి, శ్రీలత–ఐక్కయ్య, తిరుపతిరావు, రాధిక–లింగా రావు, రాజశేఖర్, కుమార్ సమ్మయ్య, రమాదేవి సమావేశంలో పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం గ్రామ కమిటీ నియామకం



**రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :**
గ్రామ కమిటీలతోటే సంఘం బలోపేతం జరుగుతుందనీ భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి, మండల అధ్యక్షులు తోగరి చంద్రయ్యలు అన్నారు. శనివారం కల్వచర్ల గ్రామ కమిటీని కార్మికుల సమక్షంలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అధ్యక్షులుగా ఎస్.కె షరీఫ్, ఉపాధ్యక్షులుగా బైరి శంకర్, జనరల్ సెక్రటరీగా కుసుమ సురేష్, కోశాధికారిగా వెంగలి రాములు, గౌరవ అధ్యక్షులుగా పిల్లి మల్లయ్య ను ఎన్నుకున్నారు. సంఘం నాయకులు మధునయ్య, రాజయ్య, మల్లయ్య, ప్రభాకర్, సంతోష్, అంజయ్య,తిరుపతి, సమ్మయ్య, సారయ్య, రాయమల్లు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



**ఆర్థిక సాయం అందజేత :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఒంటరి మహిళా భవన నిర్మాణ కార్మికురాలు పద్మ ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నాయని సంఘం నాయకులను ఆశ్రయించగా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కార్మిక నాయకుల సహాయంతో 4000/– రూపాయల ఆర్థిక సాయం పద్మకు సంఘం నాయకులు చిలువేరు స్వామి, ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, మాటేటి మధునయ్య, బైరి శంకర్,పిల్లి మల్లయ్య, అందించారు.

## పీఏసీఎస్ ల పదవీ కాలం పొడగింపు పట్ల సింగిల్ విండో పాలకవర్గం హర్షం

### ★ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ రమణ రెడ్డి..

**చిగురుమామిడి ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలక వర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం మరో 6నెలలు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.తమ పాలక వర్గాల పదవీ కాలం పొడగింపుకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మరియు ఇట్టి నిర్ణయానికి ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు కు చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకొల రాజయ్య, చిటుమల్ల శ్రీనివాస్, చాడ శ్రీధర్ రెడ్డి,బండి లక్ష్మి,తాళ్లపల్లి తిరుపతి, పోతరవేణి శ్రీనివాస్, కూతురు రవీందర్ రెడ్డి, అందె స్వామి,పెరాల లక్ష్మి,మాచమల్ల లక్ష్మి ఉన్నారు.



# విద్యా వ్యాపారులకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలి

## ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి)*



విద్యా వ్యాపారం చేస్తు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన వారికి ఈ ఎన్నికలు గుణపాఠం కావాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ అన్నారు. శనివారం ఆయన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల, మేట్ పల్లి పట్టభద్రులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన పాల్గోన్నారు. జగిత్యాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఈ సారి జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సామాన్య కుటుంబం నుండి వచ్చిన విద్యావేత్తకు కార్పోరేట్ స్థాయిలో విద్యా సంస్థలు ఏర్పాటు చేసి విద్యా వ్యాపారాలు చేస్తున్న వారి మధ్య జరుగుతున్నాయన్నారు. విద్యార్థుల ఊసురు పోసుకుని, వారి తల్లిదండ్రులను పీడించి వందల కోట్ల రూపాయలు, వేల కోట్ల విలువగల ఆస్తులను సంపాధించి వాటిని కాపాడుకోవడానికే ప్రజాసేవ చేస్తామనే ముసుగు కప్పుకుని ఈ ఎన్నికల్లోకి వచ్చారని అలాంటి వారికి తగిన బుద్ధి చేప్పాలని ఆయన కోరారు. సైకిల్ మీద వెళ్లి ట్యూషన్లు చెప్పి వందల కోట్లు ఎలా సంపాధించాడో విద్యావంతులందరికి తెలిసిన విషయమైనన్నారు. ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో కార్పోరేట్ స్థాయిలో విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తు అధిక ఫీజులు వసూలు చేస్తు విద్యార్థుల జీవితాలతో, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు చాలీచాలనీ జీతాలు ఇస్తు వారిచే వెట్టిచాకిరీ చేయించుకుంటు వారి జీవితాలతో ఆడుకుంటున్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇలాంటి వ్యక్తుల వలనే విద్యావ్యాపారం అయి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా దూరం అయిందని హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు, పట్టభద్రులకు న్యాయం చేయాలని అసిస్టెంట్ ప్రొఫెషర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలిచానన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలోని పట్టభద్రులు ఉపాధి అవకాశాలు లేక, ఉద్యోగాలు రాక నిరుద్యోగులగా మిగిలిపోతుంటే స్వరాష్ట్రం వస్తే వారికి మేలుజరుగుతుందని, ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపడుతాయని ఆశిస్తే అది నిరాశనే మిగిల్చిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కొంత మంది రాజకీయ నాయకులకే లాభం చేకూర్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మేధావులైన ప్రజలు తమ ఓటుతో లబ్ధి పొందుతున్న వారికి తగిన గుణపాఠం చెప్పి గ్యారెంటిలతో మోస పూరిత వాగ్దానాలు చేసిన పార్టీకి ఓట్లు వేసి మరో సారి మోసపోయారన్నారు. ఈ ఎన్నికలు అలా కాకుండా ఉండాలని, మోసపూరిత హామీలు ఇస్తున్న విద్యా వ్యాపారులకు బుద్ధి చేప్పే విధంగా తీర్పు ఇవ్వాలని పట్టభద్రులకు, నిరుద్యోగులకు, యువతకు ఆయన పిలుపునిచ్చారు. మీ సమస్యల గురించి ప్రశ్నించే గొంతుకగా, సమస్యల పరిష్కరానికి కృషి చేసే వాడిగా, మీలో ఒక్కడిగా, మీ వాడిగా, మీ ఇంటి బిడ్డగా, మీ అన్నగా, తమ్ముడిగా మీ ముందుకు వచ్చిన తనకు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రసన్న హరికృష్ణ విజ్ఞప్తి చేసారు.

# కుటుంబ సర్వే నమోదు కాని వారికి చివరి అవకాశం

## చివరి తేదీ ఫిబ్రవరి 16, నుండి ఫిబ్రవరి 28, వరకు నమోదు కార్యక్రమం

## ఎం.పీ.డీ.వో ఎం, సురేష్

*ముత్తారం ఫిబ్రవరి ,15 (ప్రజా జ్యోతి)*



మండలంలో అన్ని గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే దీనికి సంబంధించి ఎంపీడీవో ఎం, సురేష్, సర్వే నమోదు కానీ వారి గురించి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎవరైనా సర్వే చేయించుకోని వారు ఉన్నచో కుటుంబానికి సంబంధించిన వివరాల పత్రాలు మండల ప్రజా పరిషత్ ఆఫీసుకు తీసుకొని వచ్చి వారి యొక్క వివరాలు ఇచ్చి కుటుంబ సర్వే చేయించుకోగలనీ తెలిపారు. ఆన్లైన్ సౌకర్యము తేదీ 16 ఫిబ్రవరి నుండి 28 ఫిబ్రవరి వరకు నమోదు కార్యక్రమం ఉంటుంది దీనిని కుటుంబ సర్వే చేయించుకొని వారు మండలంలో ఉన్నట్లయితే వినియోగించుకోవాలని తెలిపారు.

# గీత వృత్తిలో కాటమయ్య రక్షణ కవచ్

*రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :*



గీత వృత్తిలో కాటమయ్య రక్షణ కవచ్ ఉపయోగించడం శ్రేయష్కరమని మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై సాయిరాం తెలిపారు. రామగిరి మండలం చందనాపూర్ ఎల్లమ్మ గుడి వద్ద శనివారం చందనాపూర్, జల్లారం, నాగారం, సింగిరెడ్డిపల్లి, కన్నాల గ్రామాల కల్లుగీత కార్మికులకు మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచ్ కిట్టు ఉపయోగాలపై అవగాహన కల్పించి శిక్షణ అందించారు. కాటమయ్య రక్షణ కవచ్ కిట్టును ఉపయోగించి గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు పైనుండి పడి శాశ్వత అంగవైకల్యం లేదా మరణించడం లాంటి ప్రమాదాలు జరగకుండా కాటమయ్య రక్షణ కవచ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్ఐ సాయికుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేందర్, రఘురాం, శ్రీనివాస్, ట్రైనర్స్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్. ఓ. సి అందజేత..

## 2లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

*ముత్తారం ఫిబ్రవరి,15 (ప్రజా జ్యోతి)*



తెలంగాణ రాష్ట్ర ఐటి &పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండలం అడవి శ్రీ రాంపూర్ గ్రామానికి చెందిన సొల్లు సాత్విక్ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50వేల ఎల్ ఓ సి ని మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సాత్విక్ కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేశరు. ఎల్ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



*ముత్తారం ఫిబ్రవరి ,15 (ప్రజా జ్యోతి)*

మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్లో శనివారం రోజు ఓడేడు గ్రామానికి చెందిన కందుల రాజు, కుమార్తె చిన్మయి– దేవేందర్ వివాహ వేడుకల్లో మండల బి,ఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల బి,ఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ వార్డు మేంబరు రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 64 పోలింగ్ కేంద్రాలు 38,192 మంది ఓటర్లు



*రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :*

ఎంపీటీసీ, జేడ్పీటీసీ ఎన్నికలకు గాను మండల పరిధిలో ఏర్పాటు పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల వివరాలను రామగిరి ఎంపీడీఓ బద్రి.శైలజా రాణి శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వెల్లడించారు. మండలంలోనీ 17 గ్రామ పంచాయితీలకు గాను 38వేల192 మంది ఓటర్లు ఉండగా, 13 ఎంపీటీసీ స్థానాల కొరకు 64 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వివరాలను పొందుపరిచిన్నట్లు తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం

*చొప్పదండి, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):*

చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హౌస్ హోల్డ్ సర్వే సమయంలో డోర్ లాక్ ఉండి, వివిధ కారణాలతో అందుబాటులో లేనివారు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఈనెల 28 వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# కాంగ్రెస్ లో కష్ట పడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఎక్కడ..?

## ఆవేదనతో సీనియర్ కార్యకర్తలు

*ఇల్లందకుంట, ఫిబ్రవరి15,( ప్రజాజ్యోతి ):*




హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం గత పది సంవత్సరాలుగా కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని ఇల్లందకుంట కి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు గంగారం మహేష్ ఆవేదన వ్యక్తం చేశాడు.. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అవమానాలను ఎదుర్కొని అధికారుల ఒత్తిడి లను నిలదొక్కుకొని పార్టీ కోసం అహర్నిశలు పనిచేశామన్నాడు.. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఆర్థికంగా కొనుగోలు చేయాలని చూసినప్పటికీ నమ్ముకున్న కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వేడి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసినటువంటి కార్యకర్తలను కనీసం పట్టించుకోకుండా గ్రామ శాఖ మండల శాఖ ఇతర నామినేటెడ్ పోస్టులు కూడా కల్పించడం లేదని అన్నారు... బిఆర్ ఎస్ ప్రభుత్వంలో అమ్ముడుపోయిన కొంతమంది నాయకులు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొందరు మళ్ళీ కార్యకర్తలకు పార్టీ లోకి వచ్చిన వారికి నామినేటెడ్ పోస్టులు కల్పించడం తో మొదటి నుండి కష్టపడ్డ కార్యకర్తలు సరైన గుర్తింపు లేదని ఇప్పటికైనా రాబోయే ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకే పదవులు అందేలా చూడాలని కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ

*ముత్తారం ఫిబ్రవరి ,15 (ప్రజాజ్యోతి)*

అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొలిపాక కనకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మ రోజున హాజరై ఫోటోకి పూలమాల వేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ నాయకులు లక్కం ప్రభాకర్, ఆకోజ్ అశోక్, నాంసాని సదయ్య, తుమ్మల సదయ్య, తోట సమ్మయ్య, తోడేటి శశి కుమార్, సల్పాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్ కు గ్రామప్రజల సన్మానం



*రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):*

బదిలీపై వెళ్తున్న కల్వచర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. రెండు సంవత్సరాల పాటు పనిచేసిన మేనేజర్ కార్తీక్ చౌదరి, పంజాబ్ కు బదిలీ అయ్యారు. జరిగింది. మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మేనేజర్ కార్తీక్ చౌదరిని శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామంలో రైతులకు, మహిళా సంఘాలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ మేనేజర్ కార్తీక్ చౌదరి చేసిన సహకారాన్ని గుర్తుచేసుకొని కృతజ్ఞతలు తెలుపారు. కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, గ్రామ ప్రజలు, బ్యాంకు సిబ్బంది బీఎం క్రాంతి, క్యాషియర్ శ్రీనివాస్, క్రాంతి, శేషు పాల్గొన్నారు.

## తులం బంగారంతో కళ్యాణ లక్ష్మి డబ్బులు ఇవ్వాలి

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



*జమ్మికుంట, ఫిబ్రవరి15,( ప్రజాజ్యోతి ):*

హుజురాబాద్ నియోజకవర్గంలో నూతనంగా వివాహాలు చేసుకున్న పెళ్లి కూతురు తల్లిదండ్రులకు ఇచ్చే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం గారం కాంగ్రెస్ మేనిపేస్టో ప్రకారం అందించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.. కేసీఆర్ ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వివాహాలు జరిగిన ఎవరికి క ళ్యాణ లక్ష్మి పథకం చెక్కులు ఇవ్వలేదని ఇప్పటికైనా తులం బంగారం తో కలిపి పంపిణీ చేయాలని అన్నారు.. జమ్మికుంట – 200, ఇల్లందకుంట – 58, వీణవంక –50 కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు మొత్తం 308 ప్రభుత్వ నికి పంపిస్తున్నట్లు తెలిపారు.

## రత్నపూర్ కేడీసీసీ బ్యాంకులో బీమా చెక్కులు అందజేత

*రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):*



పీఎంజేజేబీవై స్కీం ద్వారా రత్నపూర్ కేడీసీసీ బ్యాంకు ఖాతాదారులు ఉడుత సంతోష్, బండి రమాదేవి ల నామినీ ల కు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున, ఇద్దరికీ నాలుగు లక్షల రూపాయల చెక్కులను కేడీసీసీ బ్యాంకు అజీఎం ,మిర్జా ఇంటియజ్ ఆలీ బైగ్ శనివారం బ్యాంకు లో అందజేశారు. బ్యాంకు ఖాతా దారులు కేంద్ర ప్రభుత్వ జీవిత బీమా పథకా లైన పీఎంజేజేబీవై రూ.436/-, పీఎంఎస్బీవై రూ.20/- రుసుమీ చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా కేడీసీసీ బ్యాంకులో డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను చెల్లిస్తున్నట్లు, సీనియర్ సిటిజన్ లకు 8.10 శాతం, జనరల్ వాళ్లకు 7.6%. వడ్డి బ్యాంకు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎల్.గాంధీ నాయక్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలాన్ని పొడిగించినందుకు కృతజ్ఞతలు

*చొప్పదండి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవీ కాలాన్ని మరో 6 నెలలు పొడిగించినందుకు, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నాగేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వలన సహకార సంఘాలు రైతులకు మరో ఆరు నెలల పాటు సే వలు అందించే అవకాశం ఏర్పడిందని అన్నారు.ఈ సమయాన్ని సద్వినియో గం చేసుకుని సంఘాన్ని మరింత అభివృద్ధి పథంపై నడిపించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. సహకార సంఘం ఉపాధ్యక్షులు ముద్దం మ హేష్ గౌడ్ , పాలక వర్గ సభ్యులు గుర్రం ఆనంద రెడ్డి, రెవెల్లి బాలయ్య, కళ్లెం లక్ష్మా రెడ్డి, నాంపల్లి మల్లయ్య, మంగళారపు మల్లారెడ్డి, లంబు రాజి రెడ్డి, కోస్న తిరుపతి రెడ్డి, సత్తు నర్సయ్య, బండారి కొమురయ్య, దుర్గం పద్మ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు

## పైరవీలకు తావు లేకుండా న్యాయం చేయండి

### – రామగిరి తహసిల్దార్ సుమన్ నీ కోరిన పాత్రికేయులు



*రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):*

పైరవీలకు తావు లేకుండా సామాన్యులకు న్యాయం చేయండనీ రామగిరి పాత్రికేయులు తహసీల్దార్ సుమన్ నీ కోరారు. బదిలీపై నూతనంగా రామగిరి మండలానికి తహసిల్దార్ గా విచ్చేసిన సుమన్ ని శనివారం రామగిరి పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులు ఎవరైనా, నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటానని ఈ సందర్భంగా తహసిల్దార్ సుమన్ తెలిపారు. కాపర్తి వెంకటేష్ (గాంధీగిరి), సూత్రం. శ్రీధర్ (ప్రజాజ్యోతి), చిలుక సురేష్ (మనం), చింతం కిరణ్ (అక్షరం), జ్యోతుల ప్రవీణ్ (ఇంద్రప్రభ )లు పాల్గొన్నారు.

# ముగ్గురు నిందితుల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

సంబంధించిన వివరాలు తెలిపినారు. ఏ-1 కుంచేపు వెంకటేష్, వయస్సు 28 సం. డి.డి. నగర్, మెట్ పల్లి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ జీవించేవాడు. వచ్చిన డబ్బులు అతని కుటుంబాలకు, జల్సాలకు సరిపోకపోవడంతో ఏదైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకొని గతంలో కూడా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలో (6) మెట్పల్లి పోలీస్ స్టేషన్ (2) వివిధ దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి తిరిగి వచ్చినాడు ఈజీగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో మళ్లీ దొంగతనాలు చేస్తున్నాడు ఇతడు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఒక గ్యాంగ్ రేప్ కేసులో కూడా ముఖ్యమైన నిందితుడు. ఏ-2: సూర్యవంశీ సాయికుమార్, వయస్సు: 28 సం. స్వస్థలం: ఏ.ఆర్. పి క్యాంపు, ఎడపల్లి, నిజామాబాదు జిల్లా ప్రస్తుత నివాస కేంద్రం రాఘవపేట గ్రా. మల్లాపూర్ మం. ట్రాక్టర్ డ్రైవర్ పనిచేసుకుంటూ జీవిస్తా ఉన్నాడు. ఇతడు కూడా ట్రాక్టర్ వచ్చే డబ్బులు అతని కుటుంబ అవసరాలకు, అతని జల్సా లకు సరిపోక ఈ క్రమంలో పరిచయమైన మొదటి నిందితుడు కొంచెం వెంకటేష్ తో కలిసి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఏ-3: అబ్దుల్ బారి, వయస్సు: 61 సం. రెడ్డి కాలనీ, మెట్ పల్లి. గత కొంత కాలం నుంచి మెట్పల్లి పట్టణంలో స్క్రాప్ బిజినెస్ పేరుతో వ్యాపారం నిర్వహించేవాడు. ఇతను దొంగిలించిన సొత్తును కొనేవాడు. ఇట్టి ముగ్గురు కలిసి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో ఒక వ్యవస్థి కృత నేరానికి తేరాలేపినారు. – కేసుల వివరాలు, స్వాధీనం చేసుకున్న సొత్తు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఇల్లు దొంగతనం కేసు లో స్వాధీనం చేసుకున్న సొత్తు రూ.5,000, 6 వ్యవసాయ కరెంటు మోటార్ దొంగతనం కేసులు, 11 కరెంటు మోటార్లు. మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఒక మోటార్ సైకిల్ దొంగతనం కేసు, మూడు వ్యవసాయ కరెంటు మోటార్ దొంగతనం కేసులు, 8 కరెంటు మోటార్లు. మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఒక కాపర్ వైర్ దొంగతనం కేసు, 2 వ్యవసాయ కరెంటు మోటార్ దొంగతనం కేసులు, 10 కరెంటు మోటార్లు. కథలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఒక వ్యవసాయ కరెంటు మోటార్ దొంగతనం కేసులు 1 కరెంటు మోటార్లు. – స్వాధీనం చేసుకున్న సొత్తు 6 లక్షలు విలువగల ( ఒక మోటార్ సైకిల్, 30 కిలోల కాపర్ వైర్ మరియు 30 వ్యవసాయ కరెంటు మోటార్లు. రూ.5,000) స్వాదినం చేసుకున్నట్టు పోలీస్ సిబ్బంది తెలిపినారు. ఈ కేసును తక్కువ సమయంలో ఛేదించిన డీఎస్పీ రాములు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై అనిల్, ఎస్సై కిరణ్, ఎస్సై రాజు, సిబ్బంది చైతన్య, కిరణ్, అనిల్, సాధు నాయక్, మారుతీలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.




